# శాస్త్రీయ దృక్పథ దినోత్సవం ఆగస్ట్ 20


ask why AUG 20
NATIONAL SCIENTIFIC TEMPER DAY

**ఈ నాటి కాల పరిస్థితులలో "శాస్త్రీయ దృక్పథం" అత్యంత ప్రాధాన్యత కలిగివున్నప్పటికి, కావలసినంత ప్రచారము, అవగాహన లోపించింది. పైపెచ్చు దానికి వ్యతిరేక దిశలో అశాస్త్రీయ భావాల ప్రచారం ముమ్మరంగా జరుగుతుంది. ఇది చాలా భాదాకరమైన పరిస్థితి. కావున మనం ఒక క్రమ పద్ధతిలో సమాజంలోని అన్ని వర్గాలవారికి తక్షణం ఉత్సాహంతో శక్తివంచన లేకుండా "శాస్త్రీయ దృక్పథం"ను ప్రచారం చేయాలి. ముఖ్యంగా నేటి తరం విద్యార్ధులకు. ఇదేదో శాస్త్రవేత్తలు మాత్రమే చేయవలసిన పని అని భావించకుదదు. ఈ దేశ పౌరులుగా మన అందరి భాద్యత.**

## డా॥ నరేంద్రధ ధబోల్కర్ స్మతిలో..

"శాస్త్రీయ దృక్పథం (Scientific Temper)" గురించి అభ్యుదయ వాదైన నరేంద్ర దభోల్కర్ గారి సందేశం.. మనం శాస్త్రయుగంలో ఉన్నం. మనం నిత్యం నిద్ర లేచినప్పటినుంచి నిద్రపోయెటంత వరకు సైన్స్ ప్రమేయం లేకుండా ఒక్క పని చేయుటం లేదంటే అతిశయోక్తి కాదు. ఉదాహరణకు నిద్రలేవడానికి – గడియారం, పళ్ళు తోముకోవటానికి బ్రష్,పేస్ట్, ముఖం కడగటానికి సబ్బు–కుళాయి నీరు– వాష్‌బేసిన్ ఇలా.. కాని ఓ వంద సంవత్సరాలు వెనక్కు తిరిగి చూస్తే ఇవన్ని ఆనాడు లేవు. ఆనాడు కోడి కూతతో లేచి, వేపపుల్లతో పళ్ళు తోముకుని, బావిలోని నీరు తోడుకోని స్నానం చేసేవారు. అవునా? కాదా?


మానవాళి శాస్త్ర పరిజ్ఞానాన్ని అలవరచుకోక ముందు ప్రకృతిలోని మిగిలిన జంతువుల మాదిరే బలహీన జీవులుగా మానవులు ఉండేవారు. అప్పట్లో తనకు ఏం జరిగినా, ఇలా దేముడు నడిపిస్తున్నాడని, పూర్వజన్మ పాపమో లేక పుణ్యమోఅని, తలరాతని, కర్మఫలమని, పుట్టిన ఘడియ అలాంటిదని.. ఇలా అనేక పలాయనవాద ఆశాస్త్రీయ భావనలతో ఆలోచిస్తు మూడవిశ్వాసాలకు బానిసలుగా ఉండి




బలహీన మనస్తత్వాన్ని కలిగియుండేవారు. పక్షిలాగా గాలిలో ఎగరలేడు, చేపలా నీటిలో ఈదలేడు, జింకలా పరిగెత్తలేడు, ఏనుగులా బరువులేత్తలేడు, సింహంలా వేటాడలేడు. ఇలా బలహీనమైన జీవిగా మానవుడు ఉండేవాడు. ఎప్పుడైతే హేతుబద్ధంగా ఆలోచించడం మొదలుపెట్టి నిజమైన కారణాన్ని అన్వేషించ గలిగాడో ప్రకృతిని అధిగమించాడు, ఆధిపత్యం సాధించాడు. భయం పోయి ధైర్యం వచ్చింది. లోబడి ఉందే దశ నుండి శాసించే స్థాయికి ఎదిగాడు. బానిసత్వం నుంచి స్వేచ్ఛ లభించింది. స్వతంత్రుడైనాడు. ఈ హేతుబద్ధ కారణ అన్వేషణే మానవాళీ చరిత్రకు అద్భుతమైన మలుపు అనటంలో ఎటువంటి సందేహంలేదు.

సైంటిఫిక్ టెంపర్ అంటే సంక్షిప్తంగా **"ఏ మేరకు సాక్ష్యాధారాలు ఉన్నాయో ఆ మేరకు నమ్మడం"**. సమస్యకు హేతుబద్ధ పరిష్కారం కనుగోనడమే. ఇంకా చేప్పాలంటే నమ్మకాలని వదలి నిజాలవైపు పయనించడం. మన జీవితాన్ని మనం నిర్దేశించుకోవడమే. మనకుండే తెలివితేటలు, జ్ఞానాన్ని క్రోడికరించి హేతుబద్ధతతో కార్యాకారణ సంబందం

ద్వారా క్రొత్త జ్ఞానాన్ని పోగుచేసుకోవడమే సైంటిఫిక్ టెంపర్. శాస్త్రీయ దృక్పథాన్ని కలిగియుండి, శాస్త్రీయ పద్ధతిలో మానవాళి నిజమైన జ్ఞానాన్ని సమపార్జించుకోవడం సైంటిఫిక్ టెంపర్. ఉదహరణకు అమరావతికి ఎలా వెళ్ళాలి అని నలుగురిని అడిగితే ఇలావేళ్ళండి అని వారు దారి చూపించారనుకోండి, వారిని నీకెలా తెలుసు? అని ప్రశ్నిస్తే... మొదటి వ్యక్తి ఆర్నేల్ల క్రితం నాకో కల వచ్చింది ఆ కలలో చూచానని, రెండవ వ్యక్తి ఇద్దరు స్నేహితులు మాట్లాడుకుంటుంటే విని చేబుతున్నాననో, మూడవ వ్యక్తి బెజవాడ ఇటు కాబట్టి అమరావతి అటువైపే ఉండోచ్చు అని అనుకుంటున్నానని, నాల్గవ వ్యక్తి నేను కొద్ది రోజుల క్రితం స్యయంగా వెళ్ళి వచ్చాను అని సమాధానాలు చెప్తే ఎవరి జవాబు స్వీకరిస్తారు? సహజంగానే నాల్గవ వ్యక్తి జవాబు నచ్చుతుంది.




కారణం అతనిది స్వీయ అనుభవం, ఋజువులున్నాయి, నమ్మకానికి తావులేదు. నమ్మకాలతో పనిలేకుండా నిజాలకు పట్టం కట్టి ముందుకు సాగడమే శాస్త్రీయ ఆలోచన – శాస్త్రీయ దృక్పథం.. అదే సైంటిఫిక్ టెంపర్.


భారత రాజ్యంగంలోని ప్రాధమిక విధులైన అర్టికల్ 51ఎ(హెచ్)లో ఈ విషయాన్ని ప్రస్థావిస్తు

**"ప్రజలలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపోందించి,**
**తద్వారా మానవతా వాదాన్ని,**
**నూతన విషయాల పట్ల జిజ్ఞాసను,**
**సంస్కరణల పట్ల ఆసక్తిని అభివృద్ధి చేయాలి"**

---

స్వేచ్చానువాదం: **గౌస్‌బాషా షేక్,** జె.వి.వి నెల్లూరు

**నరేంద్ర అచ్యుత దభోల్కర్ మహారాష్ట్రకు చెందిన వైద్యుడు, రచయిత, ఓ మేధావి. ఒక భారతీయ హేతువాది. మూఢత్వానికి, అంధ విశ్వాసాలకు వ్యతిరేకంగా గళం విప్పి, అవిశ్రాంతంగా పోరాడి, జీవితాన్ని పణంగా పెట్టిన ధీశాలి. అచ్యుత మరియు తారాభాయి దంపతులకు 1945 నవంబరు ఒకటిన పూనేలో జన్మించిన కనిష్ట పుత్రుడే దభోల్కర్. సతారా, సాంగ్లీ, మీరజ్‌లలో విద్యాభ్యాసం చేసి డాక్టర్ పట్టా పుచ్చుకున్నాడు. 12సం.లు మంచి వైద్యునిగా ప్రజల మన్ననలతో ఆసుపత్రిని నడుపుతూ సామాజిక ఉద్యమాలపట్ల ఆకర్షితుడై 1980లో వైద్య వృత్తిని వదిలేసారు. ప్రజలలో ఉన్న మూఢ నమ్మకాలను, అజ్ఞానాన్ని రూపుమాపాలనే తలంపుతో అఖిల భారత అంధ శ్రద్ద నిర్మూలనా సమితి (MANS)ని స్థాపించాడు. భారతీయ హేతువాద సంఘానికి ఉపాధ్యక్షునిగా సేవలు అందించాడు. అంధ (మూఢ) విశ్వాసాలకు, మాంత్రిక, తాంత్రిక – క్షుద్ర విద్యలకు, దేవుళ్ళుగా చెలామణి అవుతున్న స్వాములకు – బాబాలకు వ్యతిరేకంగా గళం విప్పి ప్రజలను చైతన్యం చేసిన వ్యక్తి. ముఖ్యంగా మూడ విశ్వాసాల వ్యతిరేక చట్టం చేయాలని మహారాష్ట్ర ప్రభుత్వంపై వత్తిడి పెంచే అందోళనలు చేస్తున్న క్రమంలో చాందస, మతోన్మాద ముష్కరులచేతిలో 20 ఆగస్టు 2013న హత్య గావింపబడినాడు. దభోల్కర్ అమరుడైన మరుసటి రోజే మహారాష్ట్ర ప్రభుత్వం "జాదు టోనా అంధశ్రద్ద విరోధి బిల్లు (మూఢనమ్మకాల నిర్మూలనా చట్టం)" ఆర్డినెన్స్ ద్వార అమోదించి అమలులోకి తెచ్చింది. ఆ తరువాత కర్నాటక రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇటువంటి బిల్లునే ఆమోదించింది. అన్ని రాష్ట్రాలలో ఇటువంటి బిల్లు రావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.**



To Support and sign visit @ www.aipsn.in
for daily science updates, like facebook page
www.facebook.com/jvv.andhrapradesh

విజ్ఞానాభివందనాలతో...

**జనవిజ్ఞాన వేదిక (ఎ.పి)**
(AIPSN అనుబంధం)
**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటి**

ఫోన్స్ : 98480 25687, 94405 07775